క్లుప్తంగా

రథసప్తమికి సర్వం సిద్ధం


సూర్యనారాయణ స్వామివారు

విజయనగరం టౌన్: రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఆలయాలన్నీ ముస్తబయ్యాయి. స్థానిక బాబామెట్టలో ఉన్న ఏడుకోవెళ్లలో గల సూర్యనారాయణస్వామి మూలవిరాట్ విగ్రహానికి శుక్రవారం వేకువ జామునుంచి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు గురువారం తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ఆలయ ఆవరణలో ఉషాఛాయా సమేత సూర్యనారాయణ స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. భక్తులందరూ స్వామివారిని దర్శించి, తరించాలని కోరారు. అదేవిధంగా స్థానిక రింగురోడ్డులో ఉన్న జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకూరి శ్రీధర్, జి.శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తామన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు


తడి, పొడి చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని అల్లాడపాలెంలో మహిళలకు తడి, పొడి చెత్త బుట్టలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అనంతరం పాలవలస చానల్‌లో పూడికతీత పనులు చేయించాలని కోరుతూ ప్రజలు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ మహంతి కల్యాణి, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ ఎ. సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

'రాజధాని ఫైల్స్' ప్రసారం నిలిపివేత


సినిమా ప్రసారం నిలిపివేయాలని నోటీసులు అతికించిన రెవెన్యూ అధికారులు

పూసపాటిరేగ: స్థానిక సాయికృష్ణ థియేటర్‌లో ప్రదర్శిస్తున్న రాజధాని సినిమా ఫైల్స్ సినిమా ప్రసారాన్ని కోర్టు ఉత్తర్వుల మేరకు రెవెన్యూ అధికారులు గురువారం నిలిపివేశారు. సినిమా ప్రసారం నిలిపివేయాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాధురి థియేటర్ గోడకు నోటీసులు అతికించారు. ఆమెతో పాటు వీఆర్‌ఓ డి. రామకృష్ణ, తదితరులు వున్నారు.

ఆడపిల్లలను చదివిద్దాం..

వేపాడ: మండల కేంద్రం వేపాడలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'బేటీ బచావో–బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా గురువారం కళాజాతా నిర్వహించారు. ఆతవ అంబేడ్కర్ నాగరాజు బృందంచే ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.కామేశ్వరి నేతృత్వంలో కళాజాతా నిర్వహించారు. బాలికలకు 18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని, బాలికలను ఉన్నత చదువులు చదివించాలని, గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ కళాశాలలో చేరండి

శృంగవరపుకోట: పదో తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య అభ్యసించేందుకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరుతూ ధర్మవరం హైస్కూల్ ఉపాధ్యాయుల బృందం గురువారం ప్రచారం చేపట్టారు. హెచ్‌ఎం బి.ఉమామహేశ్వరరావు నేతృత్వంలో ఉపాధ్యాయుల బృందం పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు వెళ్లి అక్కడి విద్యార్థినులకు ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, వసతులను వివరించారు. ఉచిత పుస్తకాలు, డిజిటల్ లైబ్రరీ, ల్యాబ్, తదితర ఎన్నో సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. విద్యార్థినులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హామీలను నెరవేర్చడమే లక్ష్యం

- నగరంలో జోరుగా అభివృద్ధి కార్యక్రమాలు
- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- 44, 46 డివిజన్‌లలో రూ.21.30 లక్షలతో నిర్మించిన రోడ్లు ప్రారంభోత్సవం


46వ డివిజన్‌లో నూతన రోడ్డును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు


44వ డివిజన్‌లో నిర్మించిన సీసీ రోడ్డు శిలాఫలకం ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా పాలన సాగుతోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 50 డివిజన్‌లలో అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయని చెప్పారు. కార్పొరేషన్ పరిధిలోని 44, 46 డివిజన్‌లలో రూ.21.30 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ, నగరంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చూపుతున్న కృషి అభినందనీయమన్నారు. నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ఆయన లక్ష్యమని చెప్పారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు నగరంలో ఆరు ఫుడ్‌బ్యాంక్‌లు ఏర్పాటు చేసి ఉచితంగా ఆహారం అందిస్తున్నారని తెలిపారు. వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. 44వ డివిజన్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ లంక మహేష్ మాట్లాడుతూ.. తమ డివిజన్‌లో ఎన్నడూ లేనంత అభివృద్ధి కార్యక్రమాలు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నేతృత్వంలో జరుగుతున్నాయని తెలిపారు. రూ.2.5 కోట్లతో రెండు వాటర్ ట్యాంక్‌లు నిర్మించి ప్రజల దాహార్తిని తీర్చిన భగీరథుడు వీరభద్రస్వామి అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్ మోహన్‌రెడ్డిని, కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ తమ్ము, 46వ డివిజన్ కార్పొరేటర్ బొద్దూరు గోవిందమ్మ, బొద్దూరు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల: పట్టణంలో శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణానికి కమిటీసభ్యులు, ప్రజాప్రతినిధులు గురువారం భక్తిశ్రద్ధలతో శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రధాన రహదారిలో దుర్గాదేవి ఆలయానికి ఎదురుగా నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, పూసపాటిరేగ ఏఎంసీ చైర్‌పర్సన్ చిక్కాల అరుణకుమారి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్, జానా సంధ్యారాణి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జానా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెకు మద్దతు

నెల్లిమర్ల: దేశవ్యాప్త కార్మికుల సమ్మె (గ్రామీణ భారత్‌బంద్)ను విజయవంతం చేయాలని వామపక్ష ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జూట్‌మిల్లు గేట్ వద్ద సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ నాయకులు కిల్లంపల్లి రామారావు, కాళ్ల అప్పలసూరి గేట్‌మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా 16న గ్రామీణ భారత్‌బంద్ చేపడుతున్నట్లు చెప్పారు. బీజేపీ పది సంవత్సరాల పాలనలో కార్మికులు, రైతులు, సామాన్యులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అచ్ఛేదిన్ అయేగా.. విశ్వగురు.. ఆత్మ నిర్భర భారత్.. మేకిన్ ఇండియా వంటి నినాదాలతో యావత్ దేశాన్ని మోసం చేశారన్నారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

చీటింగ్ కేసులో జైలుశిక్ష

విజయనగరం క్రైమ్: ఓఎల్‌ఎక్స్‌లో మొబైల్స్, బైకులు అమ్ముతామని మోసగించి, బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసిన కర్రి శివరామకృష్ణకు (మూడు కేసుల్లో) ఏజెఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి బి.రమ్య ఏడాది సాధారణ జైలుశిక్ష, రూ. 1500 జరిమాన విధిస్తూ గురువారం తీర్పు చెప్పారని వన్‌టౌన్ సీఐ బి. వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. కేసుల్లో దర్యాప్తు అధికారిగా అప్పటి వన్‌టౌన్ ఎస్సై వి.అశోక్ కుమార్ వ్యవహరించగా, సీనియర్ ఏపీపీ రాజరాజేశ్వరి పోలీసుల తరఫున వాదనలు వినిపించారని పేర్కొన్నారు.

వినియోగదారుల సదస్సుకు స్పందన

విజయనగరం టౌన్: బీఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారుల సదస్సుకు అనూహ్య స్పందన లభించిందని శ్రీకాకుళం బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ ఆదమ్ అన్నారు. జిల్లా కార్యాలయంలో గురువారం వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులకు బీఎస్‌ఎన్‌ఎల్ అన్నివేళలా సర్వీసులను అందజేస్తుందన్నారు. త్వరలో బీఎస్‌ఎన్‌ఎల్ ఫోర్‌జీని ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో డీజీఎం దాలినాయుడు, మర్రినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్'కు స్పందన


వైద్య శిబిరంలో రోగులను పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

విజయనగరం రూరల్: మండలంలోని బియ్యాలపేట సచివాలయ పరిధి ముడిదాం గ్రామ పంచాయతీలో రాకోడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. రాకోడు పీహెచ్‌సీ వైద్యురాలు అఖిల ఆధ్వర్యంలో సుమారు 90 మంది వృద్ధులు, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. కార్యక్రమంలో రాకోడు పీహెచ్‌సీ ఆరోగ్య సహాయకులు కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఐవీపై విస్తృత ప్రచారం కల్పించండి..


జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌ఓ భాస్కరరావు

- డీఎంహెచ్‌ఓ భాస్కరరావు

విజయనగరం ఫోర్ట్: హెచ్ఐవీపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని డీఎంహెచ్‌ఓ భాస్కరరావు తెలిపారు. గురువారం స్థానిక జిల్లా వైద్యారోగ్యశాఖ వద్ద హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై కళాజాత ద్వారా అవగాహన కల్పించే వాహనాన్ని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెచ్ఐవీ ఏవిధంగా వ్యాప్తి చెందుతుంది, వ్యాధి భారిన పడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. హెచ్ఐవీ రోగుల పట్ల వివక్ష తగదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ కె. రాణి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అన్నివర్గాలకూ సంక్షేమం

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు


పూసపాటిరేగ: అల్లాడపాలెంలో ఇంటింటి కొళాయిల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

పూసపాటిరేగ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని అల్లాడపాలెంలో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ. 27.40 లక్షలతో ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలను గురువారం ఆయన ప్రారంభించారు. అలాగే కనిమెల్ల గ్రామంలో సుమారు 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రహదారికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల వద్దకే పాలన అందిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అవినీతికి తావులేకుండా అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందని చెప్పారు. 'నాడు – నేడు' పనులతో పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల్లో 99 శాతం అమలు చేశారన్నారు. మరో రెండు నెలల్లో జరగనున్న ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ మహంతి కల్యాణి, వైస్ ఎంపీపీలు అల్లాడ రమేష్, ఎస్. సత్యనారాయణరాజు, సర్పంచ్‌లు అల్లాడ సత్యవతి, నడిపేన రమణ, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్దనరావు, పి.లక్ష్మీనారాయణ, మొంగం నాగబాబు, బర్రి చిన అప్పన్న, దాడిశెట్టి త్రినాథరావు, ఎ. శ్రీనివాసరావు, ఎ. నాగేశ్వరరావు, డైరెక్టర్ రోశయ్య పి.అప్పడుదొర, రౌతు సాయికుమార్, ఆకుల మహాలక్ష్మినాయుడు, డి. గణేష్, శాంతాటి శ్రీనివాసరావు, పులపా ప్రసాద్, ఎంపీడీఓ రాధిక, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాధురి, మండల ఇంజినీరింగ్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

- సమస్యల పరిష్కారానికి కృషి


నెల్లిమర్ల: మిమ్స్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల: మిమ్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు హామీ ఇచ్చారు. స్థానిక ఆర్‌ఓబీ వద్ద మిమ్స్ ఉద్యోగులు చేపడుతున్న దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమస్యలు పరిష్కరించడానికి మిమ్స్ యాజమాన్యంతో మాట్లాడి చర్చలు ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను సీఐటీయూ నాయకులు తమ్మినేని సూర్యనారాయణ, టీవీ రమణ ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, మండల శాఖ అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, నెల్లిమర్ల నగర పంచాయతీ వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు జానా ప్రసాద్, రేగాన శ్రీనివాసరావు, నౌపాడ శ్రీనివాసరావు, దంతులూరి గిరిబాబు, కోట్ల పైడినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

లెంకపేట - ఏటొడ్డి రహదారికి మోక్షం..


నాడు: గతంలో అధ్వానంగా ఉన్న లెంకపేట-ఏటొడ్డు గ్రామాల రహదారి


నేడు : తాజాగా అభివృద్ధి చేసిన తర్వాత రహదారి

మండలంలోని సింగవరం పంచాయతీ పరిధిలోని లెంకపేట గ్రామం నుంచి ఏటొడ్డి గ్రామానికి వెళ్లే రహదారికి మోక్షం కలిగింది. గతంలో అధ్వానంగా ఉండే రహదారిపై రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడేవారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం నాలుగు లక్షల రూపాయలతో గ్రావెల్ రహదారి వేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. – డెంకాడ

బీసీడీఈ ప్రయోజనాలపై అవగాహన పెరగాలి


సదస్సులో విద్యార్థులతో వీసీ వెంకటసుబ్బయ్య, తదితరులు

- జేఎన్‌టీయూ జీవీ వీసీ వెంకటసుబ్బయ్య

విజయనగరం అర్బన్: ఉపాధి, ఉద్యోగావకాశాలు పొందడానికి అవసరమైన నైపుణ్యాలందించే బీసీడీఈ వ్యవస్థపై ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన పెరగాలని జేఎన్‌టీయూ గురజాడ విజయనగరం (జీవీ) యూనివర్సిటీ వీసీ కె.వెంకటసుబ్బయ్య అన్నారు. గురువారం స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ' బీసీడీఈ (బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విత్ ఎడ్యుకేషన్) ఏక్టివిటీస్ అండ్ బెనిఫిట్స్' అనే అంశంపై గురువారం జరిగిన ఒక రోజు సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. బీసీడీఈ సెక్రటరీ అండ్ సీఈఓ ప్రొఫెసర్ దేవకుమార్ మాట్లాడుతూ.. బీసీడీఈ ఆవశ్యకత, పనితీరుపై వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ, బీసీడీఈ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ జీజే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా బంద్

- కార్మిక, రైతు సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నేతల పిలుపు


ర్యాలీని ప్రారంభిస్తున్న నాయకులు

విజయనగరం ఫూల్‌బాగ్: మోదీ సర్కారు అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న చేపట్టనున్న గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని కార్మిక, రైతు సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని కోట జంక్షన్ నుంచి గురువారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పట్టణంలోని మూడులాంతర్లు, గంటస్తంభం, కన్యకా పరమేశ్వరి ఆలయం, ఎన్‌సీఎస్, రైల్వేస్టేషన్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు పూదోట ప్రకాష్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డి.సబ్బరావమ్మ, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు మొదలి శ్రీను మాట్లాడుతూ, మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాడని.. కార్పొరేట్లకు అనుకూలంగా విధానాలను రూపొందిస్తూ ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నాడని ఆరోపించారు. సమ్మెలో రైతులు, కార్మికులు, యువకులు, విద్యార్థులందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్. రంగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్, పాడుగు రామకృష్ణ, జలగడుగుల కామేష్, కాకి సురేష్, రెడ్డి శంకరరావు, జగన్, బి.రమణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పైడితల్లమ్మకు ప్రత్యేక పూజలు


గజపతినగరం: పూజలందుకుంటున్న పైడితల్లమ్మవారు

గజపతినగరం: మండల కేంద్రంలోని దిగువవీధిలో ఉన్న పైడితల్లమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని అన్ని వీధుల్లో ఊరేగించారు. రథసప్తమి సందర్భంగా శుక్రవారం గ్రామంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని మాజీ సర్పంచ్ కందుల చిన్నయ్య, కమిటీ సభ్యులు తెలిపారు.


గుర్ల: జగమ్మ పేరంటాలను దర్శించుకుంటున్న భక్తులు

- గుర్ల: మండలంలోని పెద్దబంటుపల్లిలో జగమ్మ పేరంటాలు ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పసుపు, కుంకమలతో అభిషేకాలు చేశారు. ఆలయ ప్రాంగణంలో సుమారు రెండు వేల మంది భక్తులకు ప్రసాదాలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కేవీ సూర్యనారాయణరాజు, సర్పంచ్ గెడ్డపు సతీష్, గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు

దత్తిరాజేరు: మండలంలోని టి.భూర్జవలస గ్రామంలో శివాలయం నిర్మాణానికి టీటీడీ నుంచి రూ.10 లక్షలు మంజూరైనట్లు వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు గురువారం తెలిపారు. ఆలయ నిర్మాణానికి గ్రామ పెద్దలంతా కలిసి భూమిపూజ చేశారు. త్వరలో ఆలయ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయనగరం
9951602843
Office mail : vzmadvt@gmail.com